# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 388 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.06.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు తెలంగాణ క్యాబినెట్ సమావేశం

### మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

కాళేశ్వరం విజిలెన్స్, ఎన్ డి ఎస్ ఏ .రిపోర్ట్ పై మంత్రివర్గ భేటీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పవర్ కమిషన్ రిపోర్ట్, ఫోన్ ట్యాపింగ్, ఇతర ఎంక్వైరీలపైనా చర్చించే అవకాశం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఒకటి లేదా రెండు డీఏలపై ప్రకటన? రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలుపై చర్చించి నిర్ణయించే అవకాశం వానాకాలం పంటల సాగు, రైతు భరోసాపైనా నిర్ణయాలు ఉండే అవకాశం పలు పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించనున్న క్యాబినెట్.

## మంత్రి కొండా సురేఖకు తీవ్ర అస్వస్థత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉండటంతో ఆమె సెక్రటేరియట్ కు వచ్చారు. మీటింగ్ హాల్ లోకి వెళ్తుండగా సడెన్ గా కళ్ళు తిరిగి పడిపోయారు. కొండా సురేఖ ఒక్కసారిగా పడిపోవడంతో ఆమె భద్రత సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యారు. వైద్యులను పిలిపించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న వైద్యులు ఆమెను చెక్ చేసి లోబీపీ, షుగర్ వల్ల కళ్ళు తిరిగి పడిపోయారని చెప్పారు. కొండా సురేఖ లోబీపీకి కారణంఆమె ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడమే. ఫుడ్ తీసుకోకపోవడంతో షుగర్ లెవల్స్ పడిపోయాయి. దాంతో ఆమె లోబీపీతో కళ్ళు తిరిగి పడిపోయారు. సెక్రటేరియట్ లోని ఎమర్జెన్సీ వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆహారం తీసుకున్నారు కొండా సురేఖ . కాసేపు అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. కాసేపటి తర్వాత కొండా సురేఖ కేబినేట్ భేటీలో పాల్గొనేందుకు వెళ్లిపోయారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్ లో తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభం అయింది. రాజీవ్ యువవికాసం , వానాకాలం పంటలపై చర్చతోపాటు, ఇందిరమ్మ ఇల్లు, భూభారతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.


## ఏపీలో తొలి కరోనా కేసు నమోదు?




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 05**

దేశంలో కరోనా మహమ్మారి విజృంభిస్తుంది రోజురోజుకు కరోనా కేసులు పెరిగిపోతు న్నాయి ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4వేల 866 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. గత 24 గంటల్లో 1 వెయ్యి 238 నమోదైనట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. తాజాగా ఏపీ లో తొలి కరోనా కేసు నమోదు అయ్యింది. అనంతపురం జిల్లా పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు అనుమానంతో మహిళలకు కొవిడ్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో ఆస్పుపత్రిలో వైద్యం తీసుకోవాలని మహిళకు వైద్యులు సూచించారు. అయితే అందుకు ఆమె నిరాకరించింది. హెూం ఐసో లేషన్‌లో ఉంటానని వైద్యు లకు మహిళ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక జిల్లాలో కొవిడ్ కేసు నమోదు అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికా రులు హెచ్చరించారు. మరోవైపు తెలంగాణలో కూడా కరోనా వ్యాపిస్తోంది. ఇప్పటి వరకు నలుగురు కరోనా బారిన పడినట్లు వైద్య అధికారులు చెబు తున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో కరోనా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ గైడ్ లైన్స్‌కు అనుగుణంగా వైద్యాధికా రులు చర్యలు తీసుకుంటు న్నారు. ప్రభుత్వం తెలిపే మార్గ దర్శకాలను పాటిస్తూ సహకరించాలని ప్రజలకు సూచిస్తున్నారు. కరోనా బారిన పడినప్పటికీ చికిత్స పొంది కోలుకోవచ్చని భయపడాల్సి అవసరం లేదని వైద్యాధికారులు చెబుతున్నారు.

## భూ భారతిలో రైతు పొలానికి తొవ చూపాలి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

మనుషులకు రోగాలు ఉన్నట్టే తెలంగాణలో భూములకు సమస్యలు ఉన్నాయి. రైతు భూములకు ఉన్న ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది తన భూమిలోకి వెళ్లడానికి దారి ( అచ్చ తెలంగాణ భాషలో తొవ్వ ) లేకపోవడం ఒకటి. ఇండియా, పాకిస్తాన్ వాఘా బార్డర్ క్రాస్ చేయడానికి ఓ పద్ధతి, పరిష్కారం ఉంది. కానీ, తెలంగాణలో రైతులు ఒకరి పొలం నుంచి ఇంకొకరి పొలంలోకి వెళ్లాలంటే పెద్ద యుద్ధమే చేయాలి. తెలంగాణలో నిజాం కాలంలో జరిగిన సర్వే మ్యాపులే ( విలేజ్ మ్యాప్) ఇప్పటికీ ఆధారం. ఈ సర్వేలో గ్రామంలో ప్రజలు నివసిస్తున్న భూభాగాన్ని గ్రామకంఠం పేరుతో మిగతా వ్యవసాయ భూములు, చెరువులు, కుంటలకు సర్వే నంబర్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా వాగులు, ప్రజల అవసరాల కోసం ఉపయోగించే నక్ష బాటలు చాలా స్పష్టంగా పొందుపరచడం జరిగింది. భూ చట్టాల న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతి ముప్పై ఏళ్లకోసారి సమగ్ర భూ సర్వే జరగాలి. కానీ, నిజాం కాలంలో జరిగిన సర్వే కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరగలేదు. పదివేల పైచిలుకు రెవెన్యూ గ్రామాలలో ఇప్పటికీ 413 గ్రామాలలో సర్వే రికార్డులు అందుబాటులో లేవు. ప్రస్తుత ప్రభుత్వం సర్వే కోసం వీటిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టింది. జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు కాలువల కోసం భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం రైతులకు కొంత నష్టపరిహారం చెల్లించి, భూములు సేకరించి కాలువలు తవ్వింది. అందులో మైనర్, మేజర్ కాలువలు ఉన్నాయి. వాటి చుట్టూ రెండువైపులా కనీసం ముప్పై ఫీట్ల దారి ఏర్పడింది. కాలువల వల్ల రైతులకు కొంత ఉపశమనం దొరికినా.. సేకరించిన భూమి రెవెన్యూ రికార్డులలో ఇరిగేషన్ కెనాల్గా కూడా అప్డేట్ కాలేదు. సమగ్ర భూ సర్వే ద్వారా విలేజ్ మ్యాపులు అప్డేట్ కాకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు.

**పరస్పర అంగీకారం**

రైతుల పరస్పర అంగీకారంతో ముందు పొజిషన్లో ఉన్న రైతుకు, వెనకాల ఉన్న రైతు గుంటకు రెండు గుంటలు లేదా భూమి రీప్లేస్ రిజిస్ట్రేషన్ చేస్తేనే దారులు తెరుస్తున్నారు. ఈక్రమంలో వివాదాలు కూడా నెలకొంటున్నాయి. తరతరాలుగా ఒకరి భూమి నుంచి ఇంకొకరి భూమిలోకి వెళ్లాలంటే లైన్ ఆఫ్ కంట్రోల్.. ఇండియా, పాకిస్తాన్, లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్.. చైనాతో యుద్ధం చేసేంత పరిస్థితులు రైతుల మధ్య తరతరాలుగా నడుస్తున్నాయి.

నక్ష బాటలు కబ్జా చేసినా, పరస్పర అంగీకారంతో నడిచిన దారులు మూసేసినా రైతులు ఈజ్మెంట్ ఆఫ్ రైట్స్ ద్వారా కోర్టులను ఆశ్రయించి పరిష్కారం చేసుకోవచ్చు. కానీ, రెక్కాడితేకానీ డొక్కాడని రైతులు, గుంటలలో భూమి విస్తీర్ణం ఉన్న రైతులు కోర్టులను ఆశ్రయించి న్యాయంకోసం ఏళ్లపాటు వేచిచూసే పరిస్థితిలో లేరు.

**దారి చూపని ధరణి**

గెట్టు పంచాయితీ లేని తెలంగాణ చేస్తా అని గత ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసి కొత్త రెవెన్యూ చట్టం 2020, ధరణి పోర్టల్ తెచ్చారు. కానీ, ఎక్కడా ఒక్క ఎకరం భూమి కొలిచింది లేదు. గెట్టు పంచాయితీ తేల్చింది లేదు. దారి చూపింది లేదు. రైతులు తమ వ్యవసాయ భూమి కొలవాలంటే మీసేవలో ఎఫ్ లైన్ పిటిషన్ ద్వారా అప్లికేషన్ చేసుకొని కట్న కానుకలు సమర్పించిన తర్వాతే, మండల సర్వేయర్ వచ్చి సర్వే చేసి.. సర్వే నంబరులో ఉన్న మొత్తం విస్తీర్ణం, తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం హద్దులతో పంచనామా ఇవ్వడం జరుగుతుంది. అంతేతప్ప ఒక సర్వే నంబర్లో ఉన్న రైతుల వాస్తవ విస్తీర్ణంతో రికార్డుల ప్రకారం ఎంజాయ్మెంట్ సర్వే ద్వారా సర్వే నంబరులో ఉన్న రైతులకు పరిష్కారం చూపడం లేదు.

భూభారతిలో ఎంజాయ్మెంట్ సర్వే పరిష్కార మార్గదర్శకాలు ప్రభుత్వం రూపొందించాలి. ధరణి పోర్టల్లో ఉన్న కడస్ట్రియల్ మ్యాప్ (ఆన్లైన్ మ్యాప్) భూ భారతి పోర్టల్లో కనిపించడం లేదు. నిజాం సర్వే మ్యాపుల ద్వారా రైతులు తమ భూమి హద్దులు చూసుకునే అవకాశం ఉండేది. కానీ, ప్రస్తుతం పోర్టల్ పునరుద్ధరణలో భాగంగా కనిపించడం లేదు. ఆన్లైన్ మ్యాపులను త్వరగా అందుబాటులోకి (మిగతా 4 లో)






## తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌కి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

గత నెల 13 రాజేంద్రనగర్ పోలీసుల వేధింపులతో ఆటో డ్రైవర్ మృతి ఆటో డ్రైవర్ మృతిని సుమోటోగా స్వీకరించిన జాతీయ మానవహక్కుల కమిషన్ ఆటో డ్రైవర్ మృతి పట్ల విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు జారి చేసిన జాతీయ మానవహక్కుల కమిషన్...







# జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం!



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 5**

జగిత్యాల జిల్లా కొండగట్టు ప్రధాన రహదారిపై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది , పెళ్లి బృందంతో వెళుతున్న కారును డీసీఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది, ఈ ఘటనలో కారులో ఉన్న మూడు నెలల చిన్నారి మృతి చెందగా వరుడుకి తీవ్ర గాయాలయ్యాయి.. స్థానికుల సమాచారం ప్రకారం.. నిన్న రాత్రి మహారాష్ట్ర నాందేడ్ నుంచి కరీంనగర్ జిల్లా హుజురాబాద్,కు పెళ్లి బృందంతో కారులో వస్తుండగా కొండగట్టు రోడ్డు వద్ద పెళ్లి బృందం కారును డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది దీంతో కారులో ఉన్న చిన్నారి సంఘటన స్థలంలో చనిపోగా పెళ్లి కుమారుడికి తీవ్ర గాయాలు కాగా.. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈరోజు ఉదయం 7: 56 గంటలకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో పెళ్లి జరగవలసి ఉంది ఈ ఘటనతో పెళ్లి ఆగిపోయింది.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు..

# బీజాపూర్ అడవుల్లో ఎదురు కాల్పులు



**చత్తీస్ ఘడ్ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలుస్తుంది. ఈ ఎన్‌కౌం టర్‌లో పలువురు మావో యిస్టులు మృతి చెందినట్లు సమాచారం. జిల్లాలో విస్త రించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతూ న్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు.. ఆ ప్రాంతానికి చేరుకొని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో భద్రత బలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. అవి ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. వారిలో అగ్రనేత ఉన్నట్లు సమాచారం ఈ ఘటన స్థలంలో అగ్రనేత మృత దేహంతోపాటు కొన్ని ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చినాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేదుకు ఆపరేషన్ కగార్ పేరుతో వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు.

# మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టుల క్యాడర్ ఉన్నట్లు నిఘా సమాచారం మేరకు సైనిక దళాల ఆపరేషన్ మావోయిస్టులు, ఉమ్మడి దళాల మధ్య ఉదయం నుంచి ఎదురుకాల్పులు ఈ మేరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోల అగ్ర కమాండర్ నేత సింహాచలం అలియాస్ సుధాకర్ మృతి మావోయిస్టు అగ్ర నేత సుధాకర్ తలపై రూ.50 లక్షల రివార్డు సుధాకర్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం.

# కోర్టు ఆవరణలో ఖైదీ దారుణ హత్య?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

దేశ రాజధాని ఢిల్లీ లో ఈరోజు ఉదయం దారుణ ఘటన చోటు చేసుకుంది, ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఆవరణలో ఓ ఖైదీని సహచార ఖైదీలు దారుణంగా గొంతు కోసి హత్య చేశారు. విచారణ కోసం తీహార్ జైలు నుంచి ఖైదీలను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు అక్కడ లాకప్ లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు తోటి ఖైదీ పై దాడి చేసి గొంతు కోశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం....ఈ హత్య పాత కక్షలే ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తు న్నారు.ఈ ఘటన జైలు శాఖ మరియు న్యాయ వ్యవస్థల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఈ ఘర్షణలో అమన్ అనే ఖైదీ తీవ్రంగా గాయపడిన ట్లు చెప్పారు. అధికారులు వెంటనే అతన్ని సమీపం లోని ఆసుపత్రికి తరలించ గా అక్కడ మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను విచారిస్తున్నారు. ఈ ఘటన జైలుశాఖ మరియు కోర్టు భద్రతా వ్యవస్థలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. ప్రస్తుతం, ఈ ఘటనలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఎంపీడీవో కార్యాలయం ముట్టడి అధ్యక్షులు రాజేష్



**మునుగోడు మండలం నివాస్ న్యూస్ జూన్ 5**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వెంటనే నూతన పింఛన్లు విడుదల చేయడంతో పాటు పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మునుగోడు మండలం ఎంపీడీవో కార్యాలయం ముట్టడిలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వెంటనే నూతన పింఛన్లు విడుదల చేయడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు గురువారం సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు తరారి సహదేవుడు అధ్యక్షతన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని రాష్ట్రంలో నూతన పింఛన్లు విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన మునుగోడు మండలం ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి. హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఏడాదిన్నర పాలన పూర్తి కావస్తున్న రాష్ట్రంలో గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పింఛన్లు మాత్రమే ఇస్తూ నేటికీ రాష్ట్రంలో ఏ ఒక్క నూతన పింఛన్ ను కూడా మంజూరు చేయకుండా పింఛన్దారుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ముఖ్యంగా రాష్ట్రంలో వివిధ ప్రమాదాల కారణంగా తమ అవయవాలను కోల్పోయి వైకల్యంతో బాధపడే వికలాంగులకు భర్తను కోల్పోయి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వితంతువులకు వయసు మీద పడి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయకుండా ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు బాధాకరమని వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పెన్షన్ దారుల పట్ల తన తీరు మార్చుకొని రాష్ట్రంలో నూతన పింఛన్లు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛన్లను 6000 కు పెంచి ఆర్టీసీలో వికలాంగులకు 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేసి రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని లేకుంటే అసెంబ్లీ ఎన్నికల హామీలు విస్మరించిన హస్తం పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన ప్రభుత్వానికి తెలంగాణలో భవిష్యత్తు లేకుండా చేయడమే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తన ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేసుకుంటుందని తెలిపారు సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి జిల్లా మహిళా నాయకురాలు అలివేలు సంఘం చండూరు మండలం అధ్యక్షుడు ఆకారపు వెంకన్న సంఘం చండూరు మండలం మహిళా అధ్యక్షురాలు కారింగుల రేణుక చండూరు మండలం యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ చండూరు మండల ఉపాధ్యక్షుడు పి రవి మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య చండూరు మండల మహిళా నాయకురాలు షారోను రమేష్ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి ఈదా పరమేష్ సంఘ మునుకోడు మండల నాయకులు సత్యనారాయణ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి అక్రమ నిర్మాణాలు ప్రభుత్వం అధికారుల పాత్రపై అనుమానాలు!








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 05 నివాస్ న్యూస్ ప్రతినిధి: సర్వే నంబర్ 139లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయంతో నిర్మాణాల ఆరోపణలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 139లో, ప్లాట్ నంబర్లు 56, 58, 74లలోలిలి ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండా, అంతేకాకుండా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమంగా నాలుగు ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి జరుగుతున్న ఈ నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అసలేం జరుగుతోంది?

సర్వే నంబర్ 139లోని ప్లాట్ నంబర్లు 56, 58, 74లలో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ సర్వే నంబర్‌కు సంబంధించి కోర్టు ద్వారా ఇప్పటికే ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వబడింది. అంటే, ఈ ప్లాట్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, ఈ ఆదేశాలను ఏ మాత్రం లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయంపై ఆరోపణలు

ఈ అక్రమ నిర్మాణాల్లో ప్రభుత్వ సంస్థలలో పనిచేసే వ్యక్తులు కూడా ఉండటం గమనార్హం అని స్థానికులు పేర్కొంటున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి, కనీసం కోర్టు ఆదేశాలను ధిక్కరించకూడదన్న కనీస జ్ఞానం వారికి లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, స్థానిక మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడుకున్న తర్వాతే అట్టి నిర్మాణాన్ని ప్రారంభించారని తెలుస్తోంది.

అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు

ఈ నిర్మాణాల గురించి అధికారులకు తెలియదా, లేక తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. కోర్టు ఆదేశాలను ధిక్కరించి జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కావున, అధికారులు తక్షణమే స్పందించి, అట్టి అనుమతులు లేని నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కోర్టు ఆదేశాలను అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు.......






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 05 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించి డీలరు టోకెన్ వ్యవస్థను అనుసరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల సమన్వయంతో బియ్యం నిల్వల ముందస్తు స్థానాన్ని అనుసరించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని , సరిపడా స్టాక్ లేని యెడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేశవరం గ్రామంలోని వరి కేంద్రాన్ని, ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మిస్ ఇంగ్లాండ్ మెడ మ్యాగీ తో అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు కాంగ్రెస్ నేతల ను గుర్తించిన కమిటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్**

మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీతో అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు కాంగ్రెస్ నేతలను గుర్తించిన విచారణ కమిటీ మిస్ బిహేవ్ చేసినవాళ్లు రేవంత్ రెడ్డి సన్నిహితులు, కాంగ్రెస్ యువ నేతలు TGMRIES ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌గా గుర్తించిన విచారణ కమిటీ సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు కావడంతో విషయం బైటికి పొక్కకుండా జాగ్రత్త పడుతున్న అధికారులు ఆమెతో వీరిద్దరూ అనుచితంగా ప్రవర్తించినట్టు దర్యాప్తు అధికారులకు చిక్కిన సీసీటీవీ ఫుటేజ్ చౌమహల్లా ప్యాలెస్‌లో జరిగిన విందులో మిల్లా కూర్చున్న టేబుల్ వద్దే ఆ నాయకులు కూర్చున్నట్లు సీసీటీవీ ఆధారంగా గుర్తించిన కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విచారణ బృందం వారిద్దరూ రేవంత్ రెడ్డికి సన్నిహితులుగా ఉండటంతో వారి పేర్లు బయటికి పొక్కకుండా అడ్డం పడుతున్న పెద్దలు ఇదే విషయమై మిస్ వరల్డ్ బాధ్యతల అధికారి జయేష్ రంజన్‌ను వివరణ కోరగా మీడియా మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడారు

# వియత్నాంలో తెలంగాణ విద్యార్థి మృతి బైక్ పై వేగంగా వెళ్తూ గోడని ఢీకొట్టి మృతి



అసిఫాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 5 కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి వియత్నాం దేశంలో దుర్మరణం కాగజ్ నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో బట్టల వ్యాపారి అర్షిద్ అర్జున్- ప్రతిమ దంపతులకు కుమారుడు అర్షిద్ అక్షిత్ (21) వియత్నాం దేశంలోని కాంతో సిటీలో ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న అర్షిద్ అక్షిత్ అయితే నిన్న తెల్లవారుజామున స్నేహితుడితో 150 సీసీ బైక్ పై వెళ్తూ అతి వేగంగా ఒక ఇంటి గోడను ఢీ కొట్టిన అక్షిత్ దీనితో అక్షిత్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయాలయ్యాయి విషయం తెలిసిన వెంటనే కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు..

# పోస్టర్లు ,కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగా క్రిష్ణ మండలం ముడుమాల్, మాగనూరు మండలం కోల్పూర్ పాఠశాలల పోస్టర్లను మరియు కరపత్రాలను విడుదల చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించండి బంగారు భవిష్యత్తును ఇవ్వండి అని పిలుపునిచ్చారు , ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్యా బోధనలతో కూడిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవోఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# సూట్ కేసులో గుర్తు తెలియని మహిళ మృతదేహం?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 05

బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం సూట్ కేసులో గుర్తుతెలియని మహిళా మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యమైంది. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలోని విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీ , డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ గోడను ఆనుకొని ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో ఓ బ్యాగ్ లో నుంచి దుర్వా సన వస్తున్నట్లు స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. సూట్ కేసులో సుమారు 25 నుంచి 35 ఏండ్ల మధ్య వయసున్న మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో బయటపడింది. ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం?



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 5

ఖమ్మం నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందారు. ఈ ఘటన ఈరోజు ఉదయం ఖమ్మం జిల్లా లో చోటు చేసుకుంది.. స్థానికుల కథనం మేరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీరా బాల్య తన కొడుకు అజ్మీర్ ఆ సాయికుమార్ ని ద్విచక్రవాహనం పై ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు నుంచి వెళుతున్నారు. ఈ క్రమంలోనే వెనుక నుంచి లారీ ఢీ కొట్టడంతో వారిద్దరూ లారీ టైర్ కింద పడడంతో మృతి చెందారు. సాయి కుమార్ ఖమ్మం నగరంలోని కృష్ణవేణి కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. వెంటనే సంఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్ ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# ఐటిఐ విద్యార్థులకు ఆర్టీసీలో ఉద్యోగాలు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5

తెలంగాణలో ఐటీఐ విద్యనభ్యసించే వారికి తెలంగాణ ఆర్టీసీ సంస్థ శుభవార్త అందించింది హైదరాబాద్, వరంగల్?లోని ఆర్టీసీ ఐటీఐ కాలేజీల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి టీజీఎస్ఆర్టీసీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మోటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నా యని ఈ కోర్సులలో ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థుల కు కోరుకున్న టీజీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంట్?షిఫ్ సౌక ర్యాన్ని సంస్థ కల్పిస్తుంది. ఆసక్తి, అర్హత ఉన్న అభ్య ర్థులు ఆన్‌లైన్ విధానంలో ఈ నెల 21వ తేదీలోపు iti.telangana.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని యాజమా న్యం సూచించింది. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడా లనుకునే వారికి ఐటీఐ ఒక మంచి అవకాశం. నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటీఐ కళాశాలలను టీజీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఐటీఐ కోర్సుల్లో చేరాలను కునే విద్యార్థులు హైదరా బాద్ లోని హాకీంపేట, వరంగల్ ములుగు రోడ్?లోని ఐటీఐ కళాశాలలను నేరుగా సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. త్వరలో మూడు వేల పోస్టులు భర్తీ :ఇటీవలే మంత్రి పొన్నం ప్రభాకర్? ఆర్టీసీలో పోస్టుల భర్తీ కీలక ప్రకటన చేశారు. ఆర్టీసీలో 3 వేల 38 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోస్టులతో పాటు... 114 డిప్యూటీ సూపరింటెండెంట్ మెకానికల్,పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 11 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్), 6 అకౌంట్ ఆఫీసర్స్, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ , 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు భర్తీ చేయనున్నారు.

# తొక్కిసలాట మరణాలకు కారణం ఎవరు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5

ఐపీఎల్ 2025 ట్రోఫీ విన్నర్ ఆర్సీబీ విజయోత్సవంలో పెను విషాదం చోటు చేసుకుంది. ఆర్సీబీ విక్టరీ పరేడ్ ను చూసేందుకు అభి మానులు పెద్ద సంఖ్యలో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంకు తరలివచ్చారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11మంది చనిపోయారు. 33మంది గాయపడ్డారు. వారికి ఆసు పత్రిలో చికిత్స అందిస్తున్నా రు. ఆర్సీబీ జట్టుకు చిన్న స్వామి స్టేడియంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తమ అభిమాన ప్లేయర్లను చూసేందుకు ఫ్యాన్స్ భారీ సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి తరలివచ్చారు. వేలాదిగా మంది అక్కడికి చేరుకున్నారు. స్టేడియం గేట్లను తోసుకుని దూసుకె ళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. స్టేడియానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొక్కి సలాట జరిగింది. అందులో ఊపిరి ఆడక కొందరు చనిపోయారు. స్టేడియం దగ్గర సరైన సమయంలో గేట్లు తెరవకపోవడం వల్లే తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు గేట్లు తోసుకుంటూ ముందుకు దూసుకొచ్చారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగిందని సమాచారం. క్రౌడ్ ను అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేశారు. కేవలం పాస్ లు ఉన్న వారిని మాత్రమే స్టేడియం లోకి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. అభిమానులంతా చిన్నస్వామి స్టేడియం వైపు వెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో స్టేడియం పరిసరాలు జన సమూహంతో జామ్ అయ్యాయి. వేలాది మంది వస్తారని అనుకుంటే లక్షల మంది వచ్చేశారని, వారిని అదుపు చేయడం తమకు సాధ్యం కాలేదని పోలీసులు వాపోయారు. తొక్కిసలాట ఘటనతో స్టేడియం నుంచి వెళ్లిపోవాలని అభిమాను లకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. చిన్నస్వామి స్టేడియం పరిసరాల్లో మెట్రో సేవలు నిలిపివేశారు. తొక్కిస లాట లో స్పృహ తప్పి పడిపో యిన వారికి పోలీసులు వెంటనే సీపీఆర్ చేశారు. కానీ, వారి ప్రాణాలను కాపాడలేకపోయారు.

## మొదటి పేజీ తరువాయి

# భూ భారతిలో రైతు పొలానికి తోవ చూపాలి

తెచ్చినట్టు అయితే రైతులకు ఎంతోకొంత ఉపయోగపడుతుంది.

భూభారతి పరిష్కారం చూపాలి

వేం అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ను బంగాళాఖాతంలో కలుపుతామని ప్రకటన చేసి కొత్త ఆర్వోఆర్ చట్టం 2024 భూభారతి పోర్టల్ను రూపొందించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ గ్రామ పాలన అధికారి, లైసెన్స్ సర్వేయర్ల నియామకం, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ ముందుకు వెళుతోంది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ సర్వే పట్టాలు ఎక్కలేదు. కేవలం 413 గ్రామాలలో మాత్రమే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టింది.

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ సర్వే చేపట్టి గెట్టు పంచాయితీ లేకుండా భూభారతి ద్వారా బాట పరిష్కారం చూపాలి. ఒక సర్వే నంబర్ నుంచి ఇంకో సర్వే నంబర్లోకి రైతులు వెళ్లడానికి కనీస అవసరాలకు అనుగుణంగా తోవ కోసం.. ఆయా జిల్లాల్లో భూమి విలువను బట్టి డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా విధిగా బాటలు తెరవాలి. ఈ మేరకు చట్టంలో వెసులుబాటు తెచ్చినట్టయితే తెలంగాణలో రైతులకు (దారులు, బాటలు, తొవ్వలు) విషయంలో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

# ట్రంప్ సంచలన నిర్ణయం హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!

**హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ సర్కార్ నిషేధాజ్ఞలు**
**జాతీయ భద్రతే ప్రధాన కారణమన్న వైట్‌హౌస్**
**ప్రస్తుత అంతర్జాతీయ విద్యార్థుల వీసాల రద్దుకు కూడా ఆదేశాలు**
**ఈ నిషేధంపై ఇంకా అధికారికంగా స్పందించని హార్వర్డ్**
**ట్రంప్ చర్యపై విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర ఆందోళన**
**అమెరికా ఉన్నత విద్యా విధానంలో భారీ మార్పుగా విశ్లేషణ**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక (Diversity, Equity, and Inclusion – డీఈఐ) కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది. ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# రాజధాని టీ ప్యాలెస్ ను ఓపెనింగ్ చేసిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రాజు నాయక్ జవహర్ లాల్..






హనుమకొండ జిల్లా జూన్, 05 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమాన్ నగర్ డబ్బాల దగ్గర నూతన రాజధాని టి ప్యాలెస్ ను ఓపెనింగ్ మరియు రిబ్బన్ కటింగ్ చేసిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ సునావత్ జవహర్ లాల్ మరియు బిక్షపతి రవి హనుమంతు హనుము మొదలైన వారు పాల్గొని నూతన రాజధాని టీ ప్యాలెస్ లో స్వీటు సమోసా పెరుగు పాలు వివిధ రకాల స్వీట్స్ అందుబాటులో ఉంటాయని యజమాని హనుమ తెలియపరిచారు కావున హనుమాన్ నగర్ రెడ్డి కాలనీ గోపాల్పూర్ గుండ్ల సింగారం బీసీ ఎస్సీ ఎస్టీ కాలనీ ముచ్చర్ల నాగారం పెకడేపల్లి వంగపాడు భీమారం రామారం పోచమ్మ కుంట గొల్లపల్లి వివిధ కాలనీ నుండి అందరికీ అందుబాటులో ఉండేటట్టుగా మెయిన్ రోడ్డుకు ఈరోజు షాప్ ఓపెనింగ్ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది కావున ప్రజలకు కావలసిన వివిధ రకాల స్వీట్స్ అందుబాటులో ఉంటాయని అందరూ మాకు సహకరించాలని రాజధాని టీ ప్యాలెస్ ఓనర్ తెలియపరచడం జరిగింది రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మాట్లాడుతూ ప్రజలకు కావలసిన వివిధ స్వీట్స్ నాణ్యతంగా ఉండాలని ఎలాంటి తేడా లేకుండా చూడాలని రాజధాని టీ ప్యాలెస్ యజమాన్యం ను అనుమును చెప్పడం జరిగింది....

# షర్మిల పర్యటనను విజయవంతం చేద్దాం : డిసిసి

నివాస్ న్యూస్ ప్రతినిధి

కడప : ఈనెల 12న పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల కడప పర్యటనను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కో-ఆర్డినేటర్లు, డిసిసి కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, మైనార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షర్మిల కడప పర్యటన ఈనెల 12న ఉన్నట్లు తెలిపారు. పర్యటన సందర్భంగా 12న మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ పదవులు పొందిన నాయకులతో వ్యక్తిగతంగా క్షేత్ర, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పార్టీ బలోపేతం గురించి మాట్లాడతారన్నారు. పార్టీని బలపరచాలని, గ్రామాలకు సందర్శించాలని, స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచనలు విజయ జ్యోతి చేశారు. తొలుత ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటారు.



# ఇకపై అలా మాట్లాడను

నివాస్ న్యూస్ ప్రతినిధి మూడు రోజులుగా రాజేంద్రప్రసాద్‌పై ట్రోల్స్ వస్తున్న విషయం తెల్సిందే. ఎస్వీ కష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ తోటీ నటీనటులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో నెటిజన్స్ రాజేంద్రప్రసాద్‌ను ట్రోల్ చేశారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ వివాదంపై రాజేంద్రప్రసాద్ స్పందించారు. తన మాటలను అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారని, తనపై వస్తున్న విమర్శలకు తానెంతో హర్ట్ అయ్యినట్లు తెలిపారు. 'ఈ వివాదంలో వచ్చిన విమర్శలు చూసి నేను బాగా హర్ట్ అయ్యాను. ఇందులో బాధపడాల్సిన విషయం ఏంటంటే, ఆలీకి ఏం ఇబ్బంది లేదు. మేము పర్సనల్‌గా మాట్లాడుకున్న విషయం. దీని మీరెందుకు పెద్దదిగా చేస్తున్నారని వివరణ కూడా ఇచ్చాడు. ఎవరో ఏదో అనుకున్నట్లు కాదు. నా దగ్గర ప్రేమలు పంచుకోవడం మాత్రమే ఉంటుంది. ఎందుకంటే ఆ మాత్రం సెంటిమెంట్స్ కూడా లేకపోతే ఇన్ని ఏళ్ల నటుడిగా ఎందుకు ఉంటాను? ఒకరికొకరు ఇన్నేళ్ల ప్రేమను పంచుకోకపోతే ఎలా నా బిడ్డలుగా ఉంటారు? కానీ, ఈసారి మాత్రం నేను చాలా బాధపడ్డాను.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ జూన్ 5**

ఏపీలో ఈరోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండంలోని ఏఎస్ పేట అడ్డరోడ్డు సమీపంలో ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. మరో ఐదుగురికి గాయాలయ్యా యి. ఈ ఘటనలో మృతి చెందిన వారంతా దినసరి కూలీలుగా గుర్తించారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, వెంకటరావుపల్లి నుంచి తెల్లపాడుకు పొగాకు గ్రేడింగ్ చేసేందుకు కూలీలు ఆటోలో వెళ్తున్నారు. ఈ సమయంలో కారు వేగంగా ఢీకొట్టినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దేశ జన గణనకు షెడ్యూల్ ఖరారు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

దేశ 16వ జన గణన 20 27 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చింది దీంతో పాటే కుల గణన, అదే నెల చివరి నాటికి పూర్తి చేయనుంది, ఇందుకోసం 2027 మార్చి 1న రిఫరెన్స్ తేదీన నిర్ణ యించింది, దాని ముందు రోజైనా ఫిబ్రవరి 28 తేదీ రాత్రి 12 గంటలకు జన గణ పూర్తి కానుంది... ఈసారి సెన్సస్‌లో ఒక కీలక మార్పు చోటుచేసుకోనుంది. దాదాపు ఏడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మేరకు సెన్సస్ చట్టం, 1948, మరియు సెన్సస్ నియమాలు, 1990 ప్రకారం రెండు దశల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ఈ ప్రక్రియ ముందుగానే ప్రారం భం కానుంది. ముఖ్యంగా మంచుతో కప్పబడిన, ఏకకాలంలో గణన సాధ్యం కాని ప్రాంతాలైన లడఖ్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్ నుంచే జనాభా గణన మొదలవుతుంది. కులాల వివరాలను జనా భా గణనలో చేర్చాలన్న నిర్ణయాన్ని ఏప్రిల్ 30న జరిగిన రాజకీయ వ్యవహా రాల కేబినెట్ కమిటీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. ఈ చర్య పారదర్శకతను, జాతీయ స్థాయిలో ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. కొన్ని రాష్ట్రాలు కుల సర్వేలను పారదర్శకంగా నిర్వహించాయి, కానీ మరికొన్ని అలా చేయలేదు. ఈ వ్యత్యాసాలు సందేహా లకు తావిచ్చాయి, సామా జిక సామరస్యానికి భంగం కలిగించే అవకాశం ఉంది" అని వైష్ణవ్ పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. ఆ తర్వాత 2021లో జరగాల్సిన సెన్సస్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయి, 2020 ఏప్రిల్ 1 నుంచి క్షేత్రస్థాయి పనులు ప్రారంభం కావాల్సి ఉండ గా, కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి కారణంగా నిరవధికంగా వాయిదా పడింది. 2011 జనాభా గణన రెండు దశల్లో జరిగింది. ఇంటింటి గణన, గృహ గణన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2010 వరకు, జనాభా లెక్కింపు ఫిబ్రవరి 2011లో జరిగాయి. రాబోయే జనాభా గణనలో కులాల వివరాలను చేర్చడం ఒక చరిత్రాత్మక పరిణామంగా పరిగణిస్తు న్నారు. బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్య చివరిసారిగా సమగ్రమైన కులాల వారీ గణన జరిగింది. 2011లో యూపీఏ ప్రభుత్వం సామా జిక-ఆర్థిక కుల గణన (ఎస్ ఈ సి సి ) చేపట్టి, కులాల సమా చారాన్ని సేకరించినప్పటికీ, ఆ డేటాను పూర్తిగా ప్రచు రించడం గానీ, ఉపయో గించడం గానీ జరగలేదు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రేజా మాట్లాడుతూ, సమాజంలో లోతుగా పాతుకుపోయిన నిర్మాణాత్మక అసమాన తలను వెలికితీయడానికి, సమ్మిళిత విధానాలను రూపొందించడానికి కుల గణన చాలా అవసరమని గతంలో అభిప్రాయపడ్డారు.

# తెలంగాణలో ఏడుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 05**

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా శిఖా గోయల్ కు పూర్తి భాధ్యతలు సీఐడీ అడిషనల్ డీజీపీగా చారుసిన్హా చార్మినార్ జోన్ డీఐజీగా తఫ్సీర్ ఇక్బాల్ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా చైతన్య కుమార్ కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీగా కాంతిలాల్ సుభాష్ మెదక్ జిల్లా ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు

# వృథా నీటికి శాశ్వత పరిష్కారం ఎప్పుడో ..?

## మిషన్ భగీరథ పైపు లీకేజ్‌పై అధికారుల నిర్లక్ష్యం ..!





**నూగురు వెంకటాపురం – నివాస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

ములుగు జిల్లా జూన్ 5: వెన్కటాపురం మండలంలోని ఎస్.సి మర్రిగూడెం, అంగన్వాడీ వీధిలోని గ్రామస్తులు గత రెండు నెలలుగా నీటి వృథాపై బాధ పడుతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి నిరంతరం నీళ్లు లీకవుతూ నిష్ఫలంగా వెళ్లిపోతున్నాయి. ప్రభుత్వం భారీ వ్యయంతో అందజేస్తున్న త్రాగునీటి పథకం ౦ గ్రామస్థాయిలో సరైన నిర్వహణ లేకుండా జలదుర్వినియోగానికి గురవుతోంది.

ప్రధానంగా బాధపడుతున్నవారు

గోగు నరసింహారావు ఇంటి ఎదుటి రోడ్డులో రోజూ నీరు రోడ్డున పరిగెడుతుండటంతో గ్రామస్తులకు నడకల కష్టాలు. కొండ గొర్ల బుచ్చమ్మ ఇంటి ముందుగా నీరు ప్రవహిస్తూ నిటారుగా కాలవలా మారిపోయిందని స్థానికులు వాపోతున్నారు.

గ్రామస్తుల విన్నపాలు – అధికారుల స్పందన శూన్యం

స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులు, నీటి శాఖ అధికారులను సంప్రదించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రెండు నెలలుగా నీరు వృథాగా పోతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు" అనే వాక్యాలు గ్రామస్థుల ఆవేదనకు నిదర్శనం.

ప్రశ్నలు – ప్రజలు అడుగుతున్న సమాధానాలు:

1. మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ లక్ష్యం ఏమిటి..?

ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడం.

2. గ్రామస్థాయిలో నిర్వహణను పర్యవేక్షించేది ఎవరు?

గ్రామపంచాయతీ, పంచాయతీ సెక్రటరీ, మరియు నీటి శాఖ ఇంజనీర్లు.

3. లీకేజ్ కొనసాగిస్తే ఎలాంటి నష్టం?

నీటి వృథా, రహదారి దెబ్బతినటం, దోమలు, ఆరోగ్య సమస్యలు, ప్రజా ఆస్తుల నాశనం.

ఇకనైనా స్పందించాల్సింది అధికారులే!

గ్రామస్థుల ఆశలు నీటిలో కలిసిపోకముందే...!

సంబంధిత శాఖలు ౦ తక్షణమే పైప్ లైన్ లీకేజీని గుర్తించి, మరమ్మతులు చేయాలి.

గ్రామంలో నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.

పర్యవేక్షణలో సమగ్రత అవసరం.

తాగే నీరు కోసం ప్రభుత్వాలు పథకాలు వేస్తున్నాయి. కానీ, పల్లెల్లో ఆ నీరు రోడ్ల మీదకు పారుతూ పోతుంటే... అది కేవలం నీటి వృథానే కాదు, ప్రజా ధనానికి విసర్జన కూడా!

ప్రతి నీటి బొట్టు విలువైనదన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి. అప్పుడే పథకాల ప్రయోజనం ప్రజలకు పూర్తిగా లభిస్తుంది.

# రైతులను మోసం చేసిన నకిలీ విత్తనాల ముఠా!

## పర్యావరణాన్ని నాశనం చేసిన దళారీలు ..!



ములుగు జిల్లా, నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ జూన్ 5:రైతులను మోసం చేసి పర్యావరణాన్ని హతమార్చిన బహుళ జాతీయ కంపెనీల దళారీలు ఇప్పుడు సంఘ విద్రోహ శక్తులుగా మారిపోయారు. నకిలీ మొక్కజొన్న విత్తనాలు సరఫరా చేసి పంటలు నాశనం కావడంతో పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ కుట్రకు ముందుండిన వ్యక్తులు గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్ అని సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

రైతులను మోసగించిన ముఠా:

1. నకిలీ విత్తనాల వ్యాపారం

మొక్క జొన్నకు నకిలీ విత్తనాలను సరఫరా చేసి, రైతుల జీవనాన్ని చిత్తుగా ముంచారు.

రైతుల ఆత్మహత్యలకు మూలకారణంగా మారిన ఈ కుట్ర వెనుక ఉన్న దళారీలు ఇప్పటికీ స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపణ.

2. మైక్రో ఫైనాన్స్ పేరుతో దోపిడీ

రైతులకు అధిక వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి, వారిపై ఆర్థిక భారం మోపి, కుటుంబాలను విడదీసేలా చేశారని సమాచారం.

చెల్లించలేని రైతుల భూములు, ఆస్తులపై కన్నేశారని న్యాయవాది పేర్కొన్నారు.

పర్యావరణానికి తీవ్ర నష్టం:

నూగురు వెంకటాపురం మండలం పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సుమారు 200 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించి వృక్షాలను నరికి, పర్యావరణ సమతుల్యతను తారుమారు చేశారు. షెడ్యూల్-5 చట్టానికి విరుద్ధంగా గిరిజన భూములను సైతం ఆక్రమించారని, నకిలీ పట్టాలు, పాస్‌బుక్‌లు సృష్టించి భూములు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి.

జేసీబీ లతో అక్రమ చర్యలు – న్యాయవాది భూమికి ఎసరు:

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డికు చెందిన భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తూ, సిమెంట్ పిల్లర్లను తొలగించటం, ఇనుప ఫెన్సింగ్ పీకటం, పిల్లర్లను దొంగిలించటం వంటి చట్టవిరుద్ధ చర్యలు జరిపినట్లు ఆరోపించారు.

పిడి యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలి:

పిట్టా శ్రీనివాసరెడ్డి గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు వినతి పత్రాలు పంపించి,

గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్ లపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా ప్రకృతి వనాల పరిరక్షణ అవసరం: సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి పర్యావరణ పరిరక్షణపై ఇచ్చిన తీర్పులు ఎంతో గొప్ప మార్గదర్శకం. వృక్షాల సంరక్షణ వలన ప్రజలకు ఆరోగ్యం, ఆయుర్దాయం కలుగుతుందని ఆయన వ్యాఖ్యలు గుర్తుచేశారు.

సంపూర్ణంగా చెప్పాలంటే !

విత్తన మాఫియా – పర్యావరణ నాశనకారుల ముఠా దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదం. రైతుల ఆకలి కడుపు మీద వ్యాపారం చేయడం ఎంత పాపం అంటే, పర్యావరణాన్ని నాశనం చేయడం అంతకంటే పెద్ద నేరం. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరించి, దేశ రాజ్యాంగాన్ని, రైతన్నల గౌరవాన్ని కాపాడాలి!

# తల్లి కన్నీళ్లకు విలువలేని అభిమానం !

## మన సమాజపు శవపేటిక విధానం..!

## సెలబ్రిటీల కోసం ప్రాణాలు కోల్పోతున్న యువత !

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 5:**



ఒక్క సెలబ్రిటీ కోసం ఊహల్ని తెచ్చుకున్నాం- కానీ ఓ తల్లి కోసం కన్నీళ్లు కోల్పోయాం!

ఒక్క ఆటగాడు ఔటయ్యాడని బాధపడిన యువత

తమ నాన్న రోడ్డుపై చెమటలు కారుస్తున్నాడన్న బాధ ఎందుకు పెట్టుకోలేకపోయింది?

ఒక హీరో మూవీ రాలేదని ఆవేదన

కానీ ఇంట్లోని తల్లి ఆరోగ్యానికి ఓ గంట సమయం ఇవ్వలేని నిర్లక్ష్యమే మన అభిమానం!

అభిమానం... ప్రేమ కాదు – చిత్తశుద్ధి లేని బానిసత్వం!

ఇది సెలబ్రిటీ అభిమానం కాదు – ఇది కుటుంబ విలువల పతనం.

చుంచు కుమార్ స్పష్టమైన పిలుపు:

"వాళ్లు స్టార్లు కావచ్చు... కానీ మీ తల్లి నక్షత్రంగా బ్రతకాలంటే మీరు జీవించాలి!

మీ నాన్న యుద్ధం చేస్తుంటే – మీరు సెలబ్రిటీకి ఫ్లెక్సీ వేయడం కాదు అండగా నిలవాలి!"

వాస్తవాన్ని అర్థం చేసుకుందాం:

క్రికెట్ స్టేడియాల్లో చనిపోతున్నారు ఎందుకు?

సెలబ్రిటీ హొటళ్ల ముందు ప్రాణాలు పోతున్నాయి ఎందుకు?

సెల్ఫీ కోసం నీళ్లలో మునుగుతున్నారు ఎందుకు?

ఒక్క కారణమే – జ్ఞానం లేని అభిమానానికి వేలం వేసిన మనసులు!

ఆ అభిమానానికి విలువ తెలిసినవాళ్లు బ్రతికే ఉంటే తమ తల్లిదండ్రుల కోసం బ్రతకేవారు!

ఇది గుండెను కలచే గుణపాఠం:

సెలబ్రిటీల షర్ట్ చూసి చావడం అర్థవంతమా?

ఆటలో ఓడితే, ఆటగాడి కన్నా ముందు అభిమానులు నేలకూలడమంటే అభిమానం కాదు %-% అవమానం!

మారాలి ౦ ఇప్పటికైనా:

తల్లిదండ్రుల కన్నీళ్లు గుర్తు పెట్టుకోండి

మీ పిల్లలు మిమ్మల్ని అభిమానించాలంటే – మీరు వారికి ఆదర్శంగా ఉండండి

సెలబ్రిటీ అభిమానం పంచుకోండి – కానీ ప్రాణం పణంగా పెట్టవద్దు

మానవత్వం మీ ఇంటి నుంచే మొదలుకావాలి!

ఉద్యమంగా గుర్తుంచుకోండి:

"వాళ్ల ఆటగెలుపు కాదు – మీ తల్లిదండ్రుల ఆశల గెలుపు ముఖ్యం!

మీ కోసం వారే స్టార్లు – తెరపై వెలిగే వాళ్లెప్పుడు మీకోసం వెలగరు.. !

ప్రజాధర్మం పత్రిక – మేలుకోలు కాదు – మార్పు కోసం మానవ గళం!

చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షులు – ప్రజాధర్మ పార్టీ

"మనం మారితేనే దేశం మారుతుంది!"

# పాలెం ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర బృందం సి డబ్ల్యూ సి

**నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ జూన్ 5**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో గల నీటిపారుల శాఖ నిర్వహణలో ఉన్న పాలెం ప్రాజెక్ట్ గురువారం కేంద్ర, నేటి సంఘం (సి డబ్ల్యూ సి) చెందిన ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ బృందం గురువారం పరిశీ లించారు నీటి విలువ. సామర్థ్యం సాగునీటి పంపిణీ గేట్ల నిర్వహణ, తదితర అంశాలపై వారు సమగ్ర సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా సి డబ్ల్యూ సి సెంట్రల్ మోడల్ ఆఫీసర్ ప్రీత్ కుమార్ గ్రౌండ్ వాటర్ సైన్స్ కిరణ్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ నాయకత్వంలోని బృందం ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించింది ప్రాజెక్టుకు వరదల ద్వారా వచ్చే నీరు క్యాచ్మెంట్ ఏరియా ఇన్ కమింగ్ అవుట్ గోయింగ్ గెట్ల నిర్వహణ కాలువల ద్వారా సాగునీటి విడుదల తదితర సాంకేతిక అంశాలపై అవగాహన పొందారు వాటి నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్షించి అవసరమైన సూచనలు జారీ చేశారు గతంలో ఏర్పడిన సవాళ్లు కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి 2005లో ప్రారంభమైన ఈ ఎర్త్ డ్యాం నిర్మాణం రెండు పర్యాలలో భారీ వరదల వల్ల గండ్లు ఏర్పడిన దృష్ట్యా నిప్పుల సిఫారసుల మేరకు గేట్లు ఏర్పాటు చేశారు. ఇది పరిశీలనలో ఉమ్మడి వరంగల్ ములుగు జిల్లా నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ఎస్.సి వై మోహన్ రావు ఈ ఈ జగదీష్ డి ఈ కిషోర్ తదితరులు పాల్గొని. ప్రాజెక్ట్ నిర్మాణ దశ ప్రస్తుత పరిస్థితి నిర్వహణలో ఉన్న సాంకేతిక అంశాలపై కేంద్ర బృందానికి సమగ్ర వివరాలు అందించారు

# తెలంగాణలో టెట్ పరీక్షల షెడ్యూల్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**



తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల అయింది జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నా యి, నోటిఫికేషన్ లో జూన్ 15 నుంచి ప్రారంభం అవు తాయని పేర్కొన్నప్పటికీ 18వ తేదీ నుంచి నిర్వహి స్తుండడం గమనార్హం . తాజాగా విడుదలైన.. తెలంగాణ టెట్ 2025 షెడ్యూల్ ప్రకారం.. జూన్ 18వ తేదీన పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ 30వ తేదీతో పరీక్షలు ముగుస్తాయి. మొత్తం 16 రోజులు.. ప్రతి రోజు రెండు సెషన్లలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు మొదటి షిఫ్ట్, మ ధ్యాహ్నం 2 గంటల నుంచి 4 .30 గంటల వరకు రెండో షిఫ్ట్ నిర్వహించనున్నారు. అయితే.. 5వ తరగతి వరకు బోధించాలనుకునే అభ్యర్థులకు పేపర్ 1 పరీక్ష ఉంటుంది. 6వ తరగతి, ఆపై బోధించాలని అనుకునే అభ్యర్థులకు పేపర్ 2 ఎగ్జామ్ నిర్వహించనున్నారు.

# 2025 నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎప్పుడు మొదలైందో తెలుసా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

పర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న సహజ వాతావరణం. ఇందులో గాలి, నీరు, భూమి, వృక్షజాతులు, జంతుజాలం, మానవులు భాగమై ఉన్నాయి. పర్యావరణం మన జీవనానికి ఆధారం. ప్రతి జీవికి అవసరమైన వనరులను అందిస్తుంది. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 5 ను అంతర్జాతీయంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ రోజున, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలు తమ పౌరులకు పర్యావరణం గురించి అవగాహన కల్పించడానికి కార్యక్రమాలను నిర్వహిస్తాయి. ఈసారి "రిపబ్లిక్ ఆఫ్ కొరియా" ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం ప్రపంచ పరిశీలనకు ఆతిథ్యం ఇచ్చింది. కొరియాకు ఆతిథ్యం ఇవ్వడం ఇది రెండవసారి, దీనికి ముందు 1997 లో దీనికి ఆతిథ్యం లభించింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం అనే థీమ్‌తో వేడుకలు ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈసారి థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం అని నిర్ణయించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవరాశికి కలిగే హానిపై అవగాహన కల్పిస్తున్నారు. వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన సమాచారం ప్రకారం, ప్లాస్టిక్ కాలుష్యం భూమిపై ప్రాణాంతక ప్రభావాలకు దారితీస్తుంది, వాతావరణ మార్పుల సంక్షోభం, ప్రకృతి, భూమి, జీవవైవిధ్యం కోల్పోవడం, కాలుష్యం, వ్యర్థాల సంక్షోభం వంటివి. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జల పర్యావరణ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నాయని అంచనా వేశారు. వ్యవసాయ ఉత్పత్తులలో ప్లాస్టిక్ వాడకం వల్ల మురుగునీరు, పల్లపు ప్రాంతాల నుంచి మైక్రోప్లాస్టిక్‌లు నేలలో పేరుకుపోతాయి. ప్లాస్టిక్ కాలుష్యం వార్షిక సామాజిక, పర్యావరణ వ్యయం US$300 బిలియన్ల నుంచి US$600 బిలియన్ల మధ్య ఉంటుంది. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని దేశాలు సముద్ర పర్యావరణంతో సహా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచ ఒప్పందాన్ని సాధించే దిశగా పురోగతి సాధిస్తున్న సమయంలో జరుపుకుంటున్నారు.




ప్రపంచ పర్యావరణ దినోత్సవం 1973 సంవత్సరంలో ప్రారంభమైంది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యు ఎన్ జి ఏ) 1972 జూన్ 5న మానవ పర్యావరణంపై జరిగిన స్టాక్‌హోమ్ సమావేశంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటున్నారు. మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని 1973లో "ఓన్లీ వన్ ఎర్త్" అనే ఇతివృత్తంతో జరుపుకున్నారు.

పర్యావరణ రక్షణ కోసం..

వనరుల సంరక్షణ: నీరు, గాలి, నేల వంటి సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం మరియు వృథా చేయకుండా జాగ్రత్త వహించడం.

కాలుష్య నియంత్రణ: గాలి, నీరు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవడం, ఉదాహరణకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం.


వృక్షసంపద పెంపొందించడం:చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ స్థాయిలను పెంచడం, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడం.

స్థిరమైన అభివృద్ధి:పర్యావరణానికి హాని కలగకుండా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సమతుల్యం చేయడం.

ప్రస్తుతం, కాలుష్యం, అటవీ నిర్మూలన, వాతావరణ మార్పులు వంటి సమస్యలు పర్యావరణాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# బిల్లులు విడుదల చేయడానికి 10% కమిషన్ తీసుకుంటున్నాడు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5 పెండింగ్ బిల్లులను ఇప్పించి వారి నుంచి 10 శాతం కమిషన్ వసూలు చేసుకుని తన సొంత లాభానికి పాల్పడ్డాడని ఆరోపణ నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని టిపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి మరియు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కి పిర్యాదు చేసిన అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పార్టీని అభాసుపాలు చేస్తూ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వారిపై తగు చర్యలు


తేది :05-06-2025

శ్రీయుత గౌరవ నీయులైన మీనాక్షి నటరాజన్ గారికి
ఏఐసీసీ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్,
హైదారాబాద్.

విషయం :- జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పార్టీని అభాసుపాలు చేస్తూ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వారిపై తగు చర్యలకై విజ్ఞప్తి..
(డాక్టర్ మల్లు రవి ఎంపీ నాగర్ కర్నూల్, సరితా తిరుపతయ్య మాజీ జడ్పి చైర్ పర్సన్, విష్ణు వర్ధన్ రెడ్డి డీసీసీ చైర్మెన్ ).

అమ్మ !

పై విషయమును గూర్చి తమరితో మనవి చేయునది ఏం అనగా తేదీ : 02-06 -2025 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి గద్వాల జిల్లాకి విచ్చేసిన డాక్టర్ మల్లు రవి ఎంపీ గారు అధికారక కార్యక్రమం అనంతరం కూడా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే విజయుడు ను వెంటపెట్టుకుని తన వాహనం లోనే తిప్పుతూ మన పార్టీ నాయకుల ఇండ్లకు తీసుకువెళ్లి సన్మానాలు ,సత్కారాలు చేయిస్తూ మన సొంత పార్టీ కార్యకర్తల విజ్ఞప్తులను స్వీకరించకుండ BRS పార్టీ నాయకుల కార్యకర్తల విజ్ఞప్తులను మరియు వారికి సంబదించిన సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం మా అందరికి అవమానం జరగడమే కాక మనోవేదనకు గురి చేసింది.

2. గత ఏడాది కాలంగా ఒక్క రోజు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టించుకోకుండా BRS నాయకుల పెండింగ్ బిల్లులను ఇప్పించి వారి నుంచి 10 శాతం కమిషన్ వసూలు చేసుకుని తన సొంత లాభానికి పాల్పడ్డాడు (ఆధారాలు జత చేయడమైనది ).

3. అంతేకాక అలంపూర్ నియోజక వర్గం లోని తుమ్మిళ్ల లిఫ్ట్ కింద ఉన్న మల్లమ్మ కుంటను గత ప్రభుత్వాలు హామీ యిచ్చి నెరవేర్చకపోగా మన ప్రభుత్వం లో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఎస్. ఏ . సంపత్ కుమార్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు

తీసుకోవాలని విజ్ఞప్తి

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కు తీవ్ర అస్వస్థత?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, గురువారం మధ్యాహ్నం తీవ్ర అస్వస్థ తకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయన ను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. మాగంటి గోపీనాథ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమా చారం. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం. వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్‌కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌కి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

గత నెల 13 రాజేంద్రనగర్ పోలీసుల వేధింపులతో ఆటో డ్రైవర్ మృతి ఆటో డ్రైవర్ మృతిని సుమోటోగా స్వీకరించిన జాతీయ మానవహక్కుల కమిషన్ ఆటో డ్రైవర్ మృతి పట్ల విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు జారి చేసిన జాతీయ మానవహక్కుల కమిషన్...

# పీఎస్ లో యువకుడి మృతి తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

**రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో యువకుడి మృతి**
**స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్**
**తెలంగాణ ప్రభుత్వానికి, డీజీపీకి నోటీసులు జారీ**
**పోలీసుల వేధింపులే మృతికి కారణమని మీడియా కథనాల ప్రస్తావన**
**రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ దురదృష్టకర సంఘటనకు సంబంధించి మీడియాలో వెలువడిన కథనాలను సుమోటోగా స్వీకరించిన కమిషన్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పోలీసుల వేధింపుల కారణంగానే ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లుగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీని ఆదేశించింది. ఈ నోటీసులకు రెండు వారాల్లోగా స్పందించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలపై వివరణ




ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్పష్టం చేసింది. యువకుడి మృతికి దారితీసిన పరిస్థితులు, పోలీసులపై వచ్చిన ఆరోపణలపైన లోతైన విచారణ జరిపి, వాస్తవాలను నివేదించాలని కోరింది.

# ముగ్గురు చిన్నారుల ప్రాణాలు తీసిన ఈత సరదా!



**చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ జూన్ 5**

చిత్తూరు జిల్లా వి.కోట మండలం మోట్లపల్లిలో గురువారం మధ్యాహ్నం విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వేసవి సెలవులు కావడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న వారంతా ఈతకు వెళ్లారు. నీట మునిగిన వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న మరికొందరు విద్యార్థులు యత్నించారు. అప్పటికే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రికి తరలి స్తుండగా మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మృతులను మోట్లపల్లి గ్రామానికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించా రు. వీరిలో ఒకే కుటుంబా నికి చెందిన వారు ఇద్దరు ఉన్నారు.ముగ్గురు యువ కుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థుల మృతి ఎంతో దురదృష్టక రమన్నారు. ఈ విషయం ఆయన్ని ఎంతగానో కలచివేసిందని చెప్పారు. స్థానిక అధికారులతో మం త్రి ఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై వివరాలు ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై జీవో ఇయ్యాలి ఎంపీ ఆర్.కృష్ణయ్య





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్5**

ముషీరాబాద్,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో నీల వెంకటేశ్, రాజేందర్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఫైరయ్యారు. ఒకవైపు రిజర్వేషన్లు పెంచుతామని, మరోవైపు పార్టీపరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారన్నారు. పార్టీ పరంగా టికెట్లు తమకు అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.12 నెలల కింద జరగాల్సిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు అంశంపై వాయిదా మీద వాయిదా వేస్తూ జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో చట్టం చేసినా ఇప్పటివరకు రిజర్వేజన్ల అమలు కాలేదని, రాష్ట్రానికి రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు పెంచే అధికారం ఉన్నప్పటికీ సీఎం రేవంత్రెడ్డి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రతిపక్ష రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జి.అనంతయ్య, రామ్మూర్తి, మోదీ రాందేవ్, మణికంఠ, నిమ్మల వీరన్న పాల్గొన్నారు.

# దేశ జన గణనకు షెడ్యూల్ ఖరారు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 05**

దేశ 16వ జన గణన 20 27 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చింది దీంతో పాటే కుల గణన, అదే నెల చివరి నాటికి పూర్తి చేయనుంది, ఇందుకోసం 2027 మార్చి 1న రిఫరెన్స్ తేదీన నిర్ణ యించింది, దాని ముందు రోజైనా ఫిబ్రవరి 28 తేదీ రాత్రి 12 గంటలకు జన గణ పూర్తి కానుంది. ఈసారి సెన్సస్‌లో ఒక కీలక మార్పు చోటుచేసుకోనుంది. దాదాపు ఏడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మేరకు సెన్సస్ చట్టం, 1948, మరియు సెన్సస్ నియమాలు, 1990 ప్రకారం రెండు దశల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ఈ ప్రక్రియ ముందుగానే ప్రారం భం కానుంది. ముఖ్యంగా మంచుతో కప్పబడిన, ఏకకాలంలో గణన సాధ్యం కాని ప్రాంతాలైన లడఖ్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్ నుంచే జనాభా గణన మొదలవుతుంది. కులాల వివరాలను జనా భా గణనలో చేర్చాలన్న నిర్ణయాన్ని ఏప్రిల్ 30న జరిగిన రాజకీయ వ్యవహా రాల కేబినెట్ కమిటీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. ఈ చర్య పారదర్శకతను, జాతీయ స్థాయిలో ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. కొన్ని రాష్ట్రాలు కుల సర్వేలను పారదర్శకంగా నిర్వహించాయి, కానీ మరికొన్ని అలా చేయలేదు. ఈ వ్యత్యాసాలు సందేహా లకు తావిచ్చాయి, సామా జిక సామరస్యానికి భంగం కలిగించే అవకాశం ఉంది" అని వైష్ణవ్ పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసా రిగా 2011లో జనాభా గణన జరిగింది. ఆ తర్వాత 2021లో జరగాల్సిన సెన్స స్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయి,



2020 ఏప్రిల్ 1 నుంచి క్షేత్రస్థాయి పనులు ప్రారంభం కావాల్సి ఉండ గా, కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి కారణంగా నిరవ ధికంగా వాయిదా పడింది. 2011 జనాభా గణన రెండు దశల్లో జరిగింది. ఇంటింటి గణన, గృహ గణన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2010 వరకు, జనాభా లెక్కింపు ఫిబ్రవరి 2011లో జరిగాయి. రాబోయే జనాభా గణనలో కులాల వివరాలను చేర్చడం ఒక చరిత్రాత్మక పరిణామంగా పరిగణిస్తు న్నారు. బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్య చివరిసారిగా సమగ్రమైన కులాల వారీ గణన జరిగింది. 2011లో యూపీఏ ప్రభుత్వం సామా జిక-ఆర్థిక కుల గణన (ఎస్ ఈ సి సి ) చేపట్టి, కులాల సమా చారాన్ని సేకరించినప్పటికీ, ఆ డేటాను పూర్తిగా ప్రచు రించడం గానీ, ఉపయో గించడం గానీ జరగలేదు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రేజా మాట్లాడుతూ, సమాజంలో లోతుగా పాతుకుపోయిన నిర్మాణాత్మక అసమాన తలను వెలికితీయడానికి, సమ్మిళిత విధానాలను రూపొందించడానికి కుల గణన చాలా అవసరమని గతంలో అభిప్రాయపడ్డారు.

# యువతా మేలుకో భవిష్యత్ మార్చుకో !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 5**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పద్దెనిమిదేళ్ల తర్వాత కప్ గెలిచింది. కోహ్లీపై అభిమానం, కప్పే గెలవలేదన్న సానుభూతి అన్నీ కలసి వచ్చింది. గెలిచింది. ఆ టీమ్ ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. కానీ విజయోత్సవ ర్యాలీతో పదకొండు మంది ప్రాణాలు పోయాయి. మూడు లక్షల మంది స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో ఈ తొక్కిసలాట జరిగింది. ఇంత మంది ఎందుకు వచ్చారు ?. అసలు ఐపీఎల్ అనేది ఏంటి? యువతకు ప్రాధాన్యతలు, భద్రత, జాగ్రత్త తెలియడం లేదా ? ఫ్యానిజం బానిసత్వం ఎందుకు ?

ఫ్యానిజం - జీవితాన్ని నాశనం చేస్తుంది !

ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు .. ఆ దేశానికి వెళ్తే తండోపతండాలుగా ఫ్యాన్స్ రారు. న్యూజిలాండ్‌లోనూ అంతే. అమెరికాలోనూ క్రేజ్ ఉన్న ఆటగాళ్లు రోడ్ పై కనిపించినా పెద్దగా పట్టించుకోరు. అలా అని అక్కడ ఆయా ఆటలకు ఆదరణ లేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరూ క్రికెట్ ను ఎంజాయ్ చేస్తారు. కానీ దాన్ని తమ జీవితాలను ప్రభావితం చేసే స్థాయికి తెచ్చుకోరు. ఎవరి కెరీర్ ల విషయంలో వారు బిజీగా ఉంటారు. కానీ మన దేశంలో ఏం జరుగుతోంది ?. యువత ఎవరో ఒకరికి అభిమాన బానిసలుగా మారి .. టైం వేస్ట్ చేస్తున్నారు. ఏ చిన్న పనికి మాలిన సెలబ్రిటీ వస్తున్నారని చెప్పిన తండోపతండాలుగా చూసేందుకు వస్తున్నారు. ఇంత పని లేని వాళ్లు ఉన్నారా అని ఆ సెలబ్రిటీ కూడా ఆశ్చర్యపోవాల్సి వస్తోంది.

మీ జీవితంలో మీరే హీరో !

ఒక సారి ఎవరో ఏదో సాధించారని అతన్ని చూసేందుకు వెళ్లడం.. లేదా అభిమాన హీరో అని థియేటర్లలో చొక్కాల చింపు కోవడం లేదా రాజకీయ పార్టీల ర్యాలీల్లో పాల్గొనేందుకు ఆవేశపడటం వంటివి చేసే ముందు అసలు మన జీవితం ఏమిటి.. మనం చేయాల్సిన పనులు ఏమిటి.. చేస్తున్నదేమిటి అని ఒక్క సారి ఆలోచించుకోవాలి. ఎందుకంటే ఆ హీరో.. క్రికెటర్ లేదా రాజకీయ నాయకుడు తన డ్యూటీని తాను చేసుకుంటున్నాడు. తన జీవితంలో తాను ఎదిగేందుకు కష్టపడుతున్నాడు. ఆ స్ఫూర్తి మీలో ఎందుకు లేదో తెలుసుకోవాలి. వేరేవాళ్లకు జిందాబాద్‌లు కొట్టాల్సిన దౌర్భాగ్యమైన అవసరం ఎందుకు వచ్చిందో తెలుసుకోవాలి. వాళ్ల విజయాల నుంచి స్ఫూర్తి తెచ్చుకోవాలి కానీ వారి విజయాలకు సంబరపడిపోయి.. ప్రాణాల మీదకు తెచ్చుకోవడం జీవితం కాదు.

మీరు ఎందులో తక్కువ ?



వాళ్లు ప్రయత్నించి క్రికెటర్లు అయ్యారు.. సినిమా నటులు అయ్యారు.. రాజకీయ నాయకులు అయ్యారు. మీరు ప్రయత్నిస్తే మీకు ఇష్టమైన రంగంలో మీరు కూడా ముందుకు వెళ్లవచ్చు. వాళ్లకు ఫ్యానిజం..బానిసిజం చేసుకుంటూ.. ర్యాలీలకు హాజరై..సోషల్ మీడియాలో గొప్పగా చెప్పుకుంటూ టైం పాస్ చేస్తే..జీవితానికి అర్థం ఏముంటుంది ?. బెంగళూరు జట్టు గెలిచింది.. ఆ టీమ్ లో అందరికీ కోట్లకు కోట్లు వస్తాయి. కానీ విజయోత్సవ ర్యాలీలో చనిపోయిన పదకొండు మంది కుటుంబాలకు ఎవరు దిక్కు ?. గాయపడి ఇక పని చేయలేక నిత్య నిరకం అనుభవించేవారి కుటుంబాలకు ఎవరు సాయం చేస్తారు ?. అలాంటి పరిస్థితుల్లో మీరుంటే అని ఆలోచించండి. ఎవరో విజయాలను సెలబ్రేట్ చేసుకోవడం ఆపండి.. మీ జీవితాలను మీరు మార్చుకునే ప్రయత్నం చేయండి. అప్పుడే యువత బాగుపడుతుంది.. యువత బాగుపడితే ఆటోమేటిక్‌గా దేశం బాగుపడుతుంది. కావాల్సింది ఇదే !